విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 09, నవంబర్ 2024

తల్లడిల్లుతున్న అంగన్‌వాడీ పిల్లలు

- సమయపాలన పాటించని సిబ్బంది
- చిన్నారులకు అందని పౌష్టికాహారం
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - కల్లూరు: ఆడుతూ పాడుతూ అంగన్వాడీలో ఉండి పౌష్టికాహారం పొందాల్సిన చిన్నారులకు గత కొన్ని రోజులుగా పౌష్టికాహారం అందక అంగనవాడి సెంటర్లో పిల్లలు తల్లడిల్లి పోతున్న పట్టించుకునే నాథుడే కరువాయాడనె ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు మండల పరిధి లోని తడకనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాంశాల పక్కన ఉన్న ఒకటవ నెంబర్ అంగన్వాడి సెంటర్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో పిల్లలు సెంటర్లో మగ్గిపోతున్న పరిస్థితులు నెలకొ న్నాయి. గతంలో అంగన్వాడి నిర్వహణ గాలికి వదిలేసారని కలెక్టర్ ఒకటవ సెంటర్ అంగనవాడి టీచర్ను సస్పెండ్ చేయగా తనకు వయసు అయిపోయింది అని టీచర్ స్వచ్ఛందంగా విధులకు రాజీనామా చేసి ఉన్నతాధికారులకు అందజేశారు. నాటినుండి నేటి వరకు ఒకటి రెండు సెంటర్ల నిర్వహణ రెండవ సెంటర్ టీచర్ అంజనారెడ్డికి అప్ప గించారు. ఆమె సెంటర్లో కూడా పనిచేస్తున్న ఆయా రిటైర్డ్ కావడంతో మొదటి సెంటర్లో ఆయా రెండవ సెంటర్లో టీచర్ ఇద్దరు కలిసి ఉమ్మడిగా శాశ్వత బిల్డింగ్లో కాకుండా బాడుగ బిల్డింగులు సెంటర్ నిర్వహిస్తున్నారు. మొదటి సెంటర్లో 15, రెండవ సెంటర్లో 29 మంది చిన్నారులు ఉండాల్సిండగా కేవ లం పది మంది పిల్లలు మాత్రం సెంటర్ కాంపౌ ండ్‌లో ఇరుకుగా కూర్చొని బెక్కుబిక్కుమని ఆడుకుంటూ కనిపించారు. ఉదయం 10:30 సెంటర్లో టీచర్ విదులకు హాజరు కాకపో వడంతో పిల్లల కందించాల్సిన పౌష్టికాహారం సక్రమంగా అందించడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడి సెంటర్‌లు పని వేళలు ఉన్నప్పటికీ సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు సెంటర్ నిర్వహిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై గత కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన పెద్దలు అధికార పార్టీకి చెందిన నేతలు సెంటర్ ను మూసి వేశారని సమాచారం తెలుసుకునే ఫోన్ చేసి తెరిపించడం జరిగిందని అయినా సెంటర్ నిర్వహణ సక్రమంగా జరగడం లేదని వారి పనితీరు మార్పు రాలేదనె విమర్శలు నెలకొన్నాయి. కొంతమంది పిల్లల తల్లి దండ్రులు సెంటర్ నిర్వహణ సరిగా లేక పోవడంతో పౌష్టికాహారం అందించకుండా స్టానుసారంగా ఆయా టీచర్ వ్యవహ రిస్తున్నారని పిల్లలను సెంటర్ కు పంప కుండా ఇంటి దగ్గరే ఉంచుకున్న పరిస్థితిలు దాపురించాలని వాపోతున్నారు. ఈ విషయంపై టీచర్ అర్జునారెడ్డిని వివరణ కోరగా రెండు సెంటర్ల నిర్వహణ తనపై ఉందని తనకు గత కొన్ని రోజుల నుండి ఆరోగ్యం సరి గా లేదు, మామకు క్యాన్సర్ లాస్ట్ స్టేజ్ లో ఉన్నాడని ఆయన బాగోగులు కూడా చూడడంతో పాటు తన ఆరోగ్య పరిస్థితులు చూసుకోవడంతోనే సెంటర్‌కు ఆలస్యంగా వస్తున్న అన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని పునరుద్ధించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఈనెల 11 రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యాలయంలో భవననిర్మాణ కార్మికుల సమావేశం నాగమద్దయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రావలసిన పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ ని వెంటనే విడుదల చేయాలని, ఉచిత ఇసుక పాలసీని సక్రమంగా అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 17 రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికులు అప్లై చేసుకున్న వారంకి గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి బీసీ రహిమాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ 17 తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఉచిత ఇసుక పాలసీని అమలు చేసి అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారని, సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని టీడీపీ చెప్పిందన్నారు. ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలన్నారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు, భవన్ నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నల్లన్న, భవన నిర్మాణ కార్మికులు ఆనంద్,ఇర్మియ ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం పరీక్ష ఫలితాలను పరీక్షల బాగాధిపతి డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో సెమిస్టర్‌లో 19 మంది, నాలుగో సెమిస్టర్‌లో 94 మంది, ఆరో సెమిస్టర్‌లో 135 మంది విద్యార్థులు పాసయినట్లు తెలిపారు.

యాగంటికి మహిళా అఘోర పాదయాత్ర

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉభయ తెలుగురాష్ట్రాల్లో వైరల్ అవుతున్న మహిళా అఘోర శుక్రవారం కర్నూలు లో ప్రత్యక్షం అయింది. కర్నూలు నుండి యాగంటిలోని ఉమామహేశ్వరులను దర్శించుకునేందుకు పాదయాత్ర ద్వారా బయలు దేరింది. గురువారం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో ఆత్మహత్యకు ప్రయత్నం చేసి సంచలనం సృష్టించిన ఈ ఘోర కర్నూలు ప్రత్యక్షం కావడం విశేషం. కర్నూలు నగర శివారులోని హైదరాబాద్ రోడ్డులో అఘోరా ప్రయాణిస్తున్న వాహనం రిపేరి రావడంతో ఆ వాహనం అక్కడే ఉన్న షోరూంలో ఉంచి పాదయాత్ర ద్వారా యాగంటి బయలు దేరింది. కర్నూలు నగర శివారు నుండి బైపాస్‌లో ఆమె పాదయాత్ర ద్వారా వెళుతుంటే అఘోరాను చేసేందుకు వేలాది మంది ప్రజలు, మహిళలు రోడ్లపైకి వచ్చారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. మీడియా వాళ్ళు అఘోరాను మాట్లాడటానికి ప్రయత్నం చేయగా తాను దొంగ అఘోర అని అంటున్నాంటూ మీడియా వాళ్ళు అడిగే ప్రశ్నలకు ఎంటువంటి సమాదానం చెప్పకుండా నో కామెంట్ అంటూ సున్నితంగా తిరస్కరిస్తూ యాగంటికి పాదాయాత్ర ద్వారా బయలు దేరింది.

జీ తెలుగు సింగింగ్ షో సరిగమప

విశాలాంధ్ర - కర్నూలు : విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 - ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచీ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుంది. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోంది. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ మరింత స్పెషల్ చేస్తోంది.

జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర -దేవనకొండ : మండలం గుడిమిరాళ్ళ గ్రామానికి చెందిన ప్యాపిలి రామకృష్ణ, ప్యాపిలి మహాలక్ష్మి దంపతులు వ్యవసాయ కూలీలు. వారి కుమారుడు వేణు తల్లిదండ్రులు గర్వపడేలా ఆటను ఆడి రాణించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఎస్‌జిఫ్ యూ -19కు ఎంపికయ్యారని పిఇటి హరికృష్ణ, బాబు నాయక్ సార్ వాళ్ళు తెలిపారు. తల్లిదండ్రులు గురువు హరికృష్ణ ప్రోత్సాహంతో రాణిస్తున్నానని వేణు అన్నారు. గ్రామ ప్రజలు యువకులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి, గ్రామ ప్రజలు వేణుకు ధన్యవాదాలు తెలిపారు.

వాల్మీకి మహర్షి విగ్రహం ప్రతిష్ట

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం ప్రతిష్ట గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బస్టాండులో శుక్రవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ వేద పండితుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూలమాలవేసి నమస్కరించారు. వాల్మీకి మహర్షి రామాయణ రచయితగా ప్రపంచవ్యాప్తంగా పేరనిక గల కవిని పిలిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వర గౌడ్, మాజీ ఎంపిటిసి చిన్న మాదన్న తులసి గౌడ్, ఉలవ బుజ్జులు, డీలర్ రాముడు, నక్క మద్దిలేటి, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం గత మూడు రోజుల నుంచి అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు, రాజ్యలక్ష్మి సభ్యులు మోహనా చారి, జంగం వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన పీఠాధిపతులు వీరబ్రహ్మేంద్రస్వామి పీఠాధిపతి వీరంభట్లస్వామి, అభయాంజనేయ స్వామి పీఠాధిపతి రామాంజనేయులు, లలిత పీఠాధిపతి సుబ్రహ్మణ్యస్వామి, గాయత్రి ట్రస్ట్ నెంబర్ డాక్టర్ రఘునాథరెడ్డి వారి సమక్షంలో వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరంతో ఆంజనేయ స్వామికి సమర్పించి పూజలు నిర్వహించారు.

నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: ఆస్పరి మండలం బిల్లేకల్ గ్రామం ఏఎన్ఎం వరాలమ్మ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆమెపై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏవో అరుణ కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, బిసన్నలు మాట్లాడుతూ బిలేకల్ గ్రామ ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు వచ్చి ఆరోగ్య కేంద్రాలకు వెళ్తే అక్కడ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మందులు ఇవ్వవలసిన ఏఎన్ఎం వరాలమ్మ మందులు ఇవ్వకుండా ప్రతిసారి మీటింగ్ సాకుతో ఆరోగ్య కేంద్రం నుంచి మధ్యాహ్నంకి వెళ్ళిపోతుందని చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకి వైద్య సేవలు అందించడంలో కూడా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ స్థానికంగా ఉండకుండా ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం లేటుగా వస్తూ, ఇంటికి తొందరగా వెళ్ళిపోతుందని అక్కడి ప్రజలు ఇదేమని నిలదీస్తే మండల కేంద్రంలో మీటింగ్ పేరు చెబుతూ వెళ్ళిపోతుందన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఉచిత ప్రభుత్వ వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను కలుపుకొని డిఎంహెచ్ ఓ కార్యాలయం ముందర ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

మెడికల్ కళాశాల పనులు కొనసాగించాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైమ్ : మెడికల్ కళాశాల పనులు యధావిధిగా కొనసాగించాలని ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ భాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జనరల్ బాడీ సమావేశం పట్టణ కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, మండల, పట్టణ కార్యదర్శి కల్లుబావి రాజు, సుదర్శన్, ఏఐఎస్ఎఫ్ సీనియర్ నాయకుడు లింగప్ప హాజరై మాట్లాడారు. నియోజక వర్గంలో విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రభుత్వ విద్యా సంస్థలు నడపడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. నవంబర్ 12, 13 వ తేదీల్లో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభలకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా వీరేష్, సందీప్, శివకుమార్, అబ్దుల్, మండల ప్రధాన కార్యదర్శిగా దస్తగిరి, సహాయ కార్యదర్శులుగా మోహన్, హుస్సేన్, మహబూబ్ బాష, కార్తీక్, కోశాధికారిగా శేఖర్, మహిళా కన్వీనర్ చంద్రకళ, హూ కన్వీనర్స్‌గా చంద్రలేఖ, సాబేర, ముస్కాన్ లతోపాటు 19 మంది కార్యవర్గ సభ్యులుగా 31 మంది సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నాయకులు సోము, వినయ్, అంజి, మహేష్, వీరేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువలకు అడ్డంకులను తొలగించండి:

విశాలాంధ్ర - తుగ్గలి: మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో పలుచోట్ల డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, డ్రైనేజీ కాలువలు నిర్మించిన చోట అడ్డంకులను తొలగించాలని సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి రామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు వినోద్ కుమార్, చిరంజీవితో కలిసి సిపిఐ నాయకులు ప్రధాన రహదారుల గుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో చిన్నపాటి వర్షం వస్తే ప్రధాన రహదారులు నీటిమయమై దాదాపు పది 15 రోజులు దుర్వాసనలు వెదజల్లుతాయని దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వీటి అన్నిటికీ కారణం అధికారులు నిర్లక్ష్యమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పలుచోట్ల సైడ్ కాలువలు నిర్మించినప్పటికీ వర్షపు నీరు కాలువలోకి పోకుండా ప్రధాన రహదారి గుండా ప్రవహిస్తాయని వాటికి ఉన్న అడ్డంకులు వెంటనే తొలగించాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ విషయమై అధికారులు వెంటనే స్పందించకపోతే అదే ప్రభుత్వ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం విఆర్‌ఓ రాజేశ్వరికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు సుంకన్న, తలారి రంగుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదిగ ఉమేష్‌పై పెట్టిన కేసును ఎత్తివేయాలి

విశాలాంధ్ర- చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గం హలహర్వి మండలం గూల్యం గ్రామంలో అదే గ్రామానికి చెందిన వారి చేతుల్లో దాడికి గురైనా దళిత యువకుడు ఉమేష్‌పై పెట్టిన కౌంటర్ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ హలహర్వి మండల అధ్యక్షులు బాపురం వీరేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన హలహర్విలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిష్టన్న మాదిగ, గంధం శ్రీనివాస్ మాదిగ, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ హాజరయ్యారు. ఆలూరు తాలుకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు మాదిగ, పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప మాదిగ అధ్యక్షతన జరిగిన రాస్తారోకో కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ మాదిగ ఉమేష్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ మాదిగలపై దాడులకు పాల్పడితే చూస్తూ ఉరుకునే పరిస్థితి లేదన్నారు. రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ మాట్లాడుతూ నియోజకవర్గంలో మాదిగలపై దాడులకు పాల్పడుతుంటే గెలుపొందిన ప్రజా ప్రతినిధులు దాడిలో గాయపడిన బాధితులను కనీసం పరామర్శించలేదన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



విశాలాంధ్ర - గోనెగండ్ల: యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు మునిస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక జూనియర్ కళాశాలలో నందు ఈ నెల 30వ మహసభల కర్ర పత్రాలు ఏఐఎస్ఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు కార్యదర్శి ప్రభాకర్, జలీల్, బడిషావలి, దావూద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర -ఆలూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యస్. ఈరేష్ పిలుపు ఇచ్చారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రామాంజినేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఈరేష్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ : ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ మండల కార్యదర్శి రాజు మహిళా కన్వీనర్ అఖిల మేఘన వసంత షిరాన్, మండల సహాయ కార్యదర్శి రవి వినోద్ మురళి శేఖర్ ఉపాధ్యక్షులు రవి ధనుంజయ్ రాము మని 21 మంది సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు.

కష్టపడితే వచ్చే సొమ్మే విలువైనది

విశాలాంధ్ర - కోడుమూరు: నీతి, నిజాయితీగా కష్టపడితే వచ్చిన సొమ్మే విలువైనదని, ఉచితంగా, వృధాగా వచ్చే డబ్బు ఏది మనది కాదని,అడ్డదారిలో డబ్బులు వస్తున్నాయంటే ఎవరు నమ్మరాదని కోడుమూరు ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు ప్రజలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆయన పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆన్లైన్ మోసాలు,నకిలీ లోన్ యాప్ వంటి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్,వాట్సాప్ వంటి యాప్ లలో అనుమానిత,అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేయరాదని తెలిపారు. ఫోన్ పే,గూగుల్ పే వంటి తదితర బ్యాంకు లావాదేవీల యాప్ ల ద్వారా ఆన్లైన్ లో పంపరాదన్నారు. గుర్తుతెలియని ఫోన్ నంబర్ల ద్వారా వచ్చే వాట్సాప్ వంటి యాప్ లలో న్యూడ్ కాల్స్, చాటింగ్ వంటి వాటి జోలికి పోకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సిపి నాయకులు రాజు, సిపిఎం నాయకులు వీరన్న,నర్రా నాగేశ్వరరావు, జీతూరి శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది మహబూబ్ బాషా పాల్గొన్నారు.

మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలో పైపులైన్లు మరమత్తులకు గురైనప్పుడు వాటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ బీవై రామయ్య, సంబంధింత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐదు రహదారుల కూడలిలో జరుగుతున్న పైపులైన్ మరమ్మత్తు పనులను మేయర్ పరిశీలించారు. విఠల్ నగర్, విద్యానగర్, గాంధీ నగర్, మేడం కాంపౌండ్, నంద్యాల గేటు, తదితర ప్రాంతాలకు సంబంధించిన తాగునీటి పైపులైన్ గత రెండు రోజుల క్రితం మరమ్మత్తులకు గురైంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడగా, శుక్రవారం సమస్య ప్రదేశాన్ని గుర్తించి, మరమ్మత్తు పనులను అధికారులు, సిబ్బంది పూర్తి చేశారు. మరమత్తు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డీఈఈ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

జాబ్ కార్డు కలిగిన వారికి ఉపాధి కల్పిస్తాం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తామని ఉపాధి ఏపీవో నాగసులోచన అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోయిలకొండ, కృష్ణగిరి, ఎరుకల చెరువు గ్రామాల్లో జరుగుతున్న చెక్ డ్యామ్ పూడికతీత పనులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి కూలీలతో మాట్లాడుతూ మండలంలో కొన్ని గ్రామాల్లో చెక్ డ్యామ్ పూడికతీత పనులను ప్రారంభించమన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు త్వరలో అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపడతామని ఆమె తెలిపారు. ఉపాధి మధుకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ పులికొండ తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా మార్చాలి

విశాలాంధ్ర-సి.బెళగల్: వయోజన నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా మార్చి అందరికీ విద్యను అందించడం మనందరి బాధ్యత అని వెలుగు ఏపిఎం రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని స్థానిక స్త్రీశక్తి భవనంలో వీవో ఏలు పొదుపు సంఘాల మహిళా సభ్యులకు ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వారికి ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యతపై వలంటీర్ వాటిని గురించి వివరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో సీసీలు, బుక్ కీపర్‌లతో కలిసి మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మోసాలపై అప్రమత్తంగా ఉండండి : ఎస్సై

విశాలాంధ్ర-ఆలూరు: మండలంలోని అరికెర గ్రామం ప్రజలతో సమావేశమైన ఎస్ఐ వెంకట నరసింహులు డిఎల్ఎస్ఎ సిబ్బంది మాట్లాడుతూ మోసాలపై జరిగే దృష్పరిమాణాలపై అవగాహన కల్పించారు. ఈ నేరాలపై ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, మహిళలపై నేరాలు, సెల్ ఫోన్లు ఓటీపీ, మత్తు, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. మత్తు పదార్థాలు అక్రమ రవాణా జోలికెళ్తే మీపై చట్టపరమైన ఎలాంటి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో డియల్ ఎస్ఎ ఇబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు శుక్రవారం ఉదయం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఒకప్పుడు ఎక్సరే, స్కానింగ్ కోసం మరుసటి రోజు రిపోర్టులు వచ్చేవని అలాంటి పరిస్థితికి ఇప్పుడు లేదని చెప్పారు. పేషంట్లకు ఇబ్బంది కలగకుండా ఎక్సరే, స్కానింగ్ తీసిన ఒక గంట వ్యవధిలోనే ఫిలిమ్స్, రిపోర్ట్స్ అందజేస్తున్నామన్నారు. రేడియాలజీ సిబ్బంది మరింత బాగా కష్టపడి ఆసుపత్రికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, రేడియాలజీ హెచ్‌ఓడి, డా.రాధా రాణి, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, రేడియాలజీ విభాగపు వైద్యులు, డా.హరినాథ్ పాల్గొన్నారు.

విక్రయాలు జరిగితే సీఎం దృష్టికి తీసుకెళ్తాం

విశాలాంధ్ర-మంత్రాలయం: పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో బెల్టు షాపుల విక్రయలు చాలా జరుగుతున్నాయని, గుడి, బడి అనుకోకుండా విచ్చలవిడిగా మద్యాన్ని అమ్మడం సరైంది కాదని మండల కన్వీనర్ పన్నగా వెంకటేశప్ప స్వామి అన్నారు. గుడి, బడి ఉన్నచోట బెల్టు షాపులు పెడితే రూ.5 లక్షలు జరిమానతోపాటు షాపుల లైసెన్స్‌ను రద్దు చేస్తామని ప్రభుత్వం చెప్పిందని ఆయన అన్నారు. మంత్రాలయంలో బెల్టు షాపులు రద్దు చేయాలంటూ ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల కన్వీనర్ పన్నగా వెంకటేశప్ప స్వామి, మాధవరం నాయకులు కృష్ణమోహన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ యల్లా రెడ్డి, వాగరూరు అబ్దుల్, తిమ్మాపురం కేశన్న, చెట్నాపల్లి తిక్కస్వామి, విజయరామిరెడ్డి, యోబు, వట్టప్ప నరసింహులు, బీమా, నావకోటి నారాయణ, గుడిసి నరసింహులు, భీమేష్, ముళ్ల జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

కాయ్ రాజా... కాయ్..!

- పత్తికొండ లో జోరుగా పేకాట
- కేంద్రాలుగా లాడ్జీలు, దాబాలు
- సెలవు రోజులలో లక్షల్లో ఆట
- ఆలూరు నుండి మకాం మార్చిన నిర్వాహకులు
- పేకాట రాయుళ్లకు సహకారం అందిస్తున్న ఓ పోలీస్ అధికారి
- రోజువారి మామూల్లు అందడంతో మొద్దు నిద్ర
- రోడ్డున పడుతున్న కుటుంబాలు..

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలో జోరుగా పేకాట ఆడిస్తున్న నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాల్సిన అధికారులే మొద్దు నిద్ర వహిస్తు న్నారని, పేకాట వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పేకాట ఆడించే నిర్వాహకుల కుటుంబాలు మాత్రం మూడు కాయలు ఆరు పువ్వులుగా వర్ధిల్లుతున్నారని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. బహిరంగగా లాడ్జిలలోకి గుంపులు గుంపులుగా వెళ్లి పేకాట ఆడి వస్తున్న వారిపై పోలీసుల నిఘా ఉంచడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. లాడ్జిలలో దాబాలో రోజుకో చోట ఆట నిర్వహిస్తున్నారని, సెలవు రోజుల్లో మాత్రం లక్షల్లో ఆట సాగుతుందని బహిరం గంగానే చర్చించుకుంటున్నారు. ఆలూరు నియోజకవర్గంలో నుంచి పేకాట నిర్వాహకులు మకాం మార్చి పత్తికొండ ను ఎంచుకొని పేకాట స్థావరాలు ఏర్పాటుచేసి ఆడించడంతో యువత పేకాటకు ఎక్కువ ఆకర్షణ అవుతున్నారని, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరోక్షంగా పేకాట నిర్వాహకులకు ఓ పోలీసు అధికారి సహ కారం అందిస్తున్నారని, రోజువారి మామూలు దంతో మొద్దు నిద్రలో ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి పేకాట ఆడిస్తున్న నిర్వాహకులపై ఉక్కు పాదం మోపి, పేకాట ఆడి రోడ్డున పడుతున్న కుటుంబాలను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

మంచినీటిని సరఫరా చేయడమే తన ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు: గ్రామానికి రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తన ధ్యేయం అని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను గ్రామ సర్పంచ్ రామాంజనేయులు శుభ్రం చేయించారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రంగా కడిగి ంచారు. సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శుద్ధి చేయించిన తాగునీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా పంచాయతీ పని చేస్తుందన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌళిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.

టీడీపీలో చేరిన నన్నూరు ఎంపీటీసీ

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండలపరిధిలోని నన్నూరు గ్రామ ఎంపీటీసీ - 2 కుసుమలత తో పాటు 40 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షం లో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే గౌరు చరిత టీడీపీ పార్టీ కండువాలు కప్పి,సాదరంగా ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరినవారు వార్డ్ మెంబర్ రామకృష్ణ,మాజీ వార్డ్ మెంబర్ రాముడు, కిట్టు, మార్కేండాయులు, పీ షేక్ షా వలి, పాపన్న,చాకలి ఎల్లప్ప, కురువ రామాంజనేయులు, కురువ నాగరాజు, శేషన్న తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీడీపీ మండలనాయకులు విశ్వేశ్వర రెడ్డి,మండల బీసీ సెల్ తలారి విజయుడు,మైనారిటీ నాయకులు హుసేన్ సర్కార్,శరఫ్ శ్రీపతి,తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 09, నవంబర్ 2024

తల్లడిల్లుతున్న అంగన్‌వాడీ పిల్లలు

- సమయపాలన పాటించని సిబ్బంది
- చిన్నారులకు అందని పౌష్టికాహారం
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర – కల్లూరు: ఆడుతూ పాడుతూ అంగన్వాడీలో ఉండి పౌష్టికాహారం పొందాల్సిన చిన్నారులకు గత కొన్ని రోజులుగా పౌష్టికాహారం అందక అంగనవాడి సెంటర్లో పిల్లలు తల్లడిల్లి పోతున్న పట్టించుకునే నాధుడే కరువాయాడనె ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు మండల పరిది లోని తడకనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాం శాల పక్కన ఉన్న ఒకటవ నెంబర్ అంగన్వాడి సెంటర్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో పిల్లలు సెంటర్లో మగ్గిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో అంగన్వాడి నిర్వహణ గాలికి వదిలేసారని కలెక్టర్ ఒకటవ సెంటర్ అంగనవాడి టీచర్ను సస్పెండ్ చేయగా తనకు వయసు అయిపోయింది అని టీచర్ స్వచ్ఛందంగా విధులకు రాజీనామా చేసి ఉన్నతాధికారులకు అందజేశారు. నాటినుండి నేటి వరకు ఒకటి రెండు సెంటర్ల నిర్వహణ రెండవ సెంటర్ టీచర్ అంజనారెడ్డికి అప్ప గించారు. ఆమె సెంటర్లో కూడా పనిచేస్తున్న ఆయా రిటైర్డ్ కావడంతో మొదటి సెంటర్లో ఆయా రెండవ సెంటర్లో టీచర్ ఇద్దరు కలిసి ఉమ్మడిగా శాశ్వత బిల్డింగ్లో కాకుండా బాడుగ బిల్డింగులు సెంటర్ నిర్వహిస్తున్నారు. మొదటి సెంటర్లో 15, రెండవ సెంటర్లో 29 మంది చిన్నారులు ఉండాల్సిండగా కేవ లం పది మంది పిల్లలు మాత్రం సెంటర్ కాంపౌ ండ్‌లో ఇరుకుగా కూర్చొని బెక్కుబిక్కుమని ఆడుకుంటూ కనిపించారు. ఉదయం 10:30 సెంటర్లో టీచర్ విదులకు హాజరు కాకపో వడంతో పిల్లల కందించాల్సిన పౌష్టికాహారం సక్రమంగా అందించడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడి సెంటర్‌లు పని

వేళలు ఉన్నప్పటికీ సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు సెంటర్ నిర్వహిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గత కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన పెద్దలు అధికార పార్టీకి చెందిన నేతలు సెంటర్ ను మూసి వేశారని సమాచారం తెలుసుకునే ఫోన్ చేసి తెరిపించడం జరిగిందని అయినా సెంటర్ నిర్వహణ సక్రమంగా జరగడం లేదని వారి పనితీరు మార్పు రాలేదనె విమర్శలు నెలకొన్నాయి. కొంతమంది పిల్లల తల్లి దండ్రులు సెంటర్ నిర్వహణ సరిగా లేక పోవడంతో పౌష్టికాహారం అందించకుండా స్థానుసారంగా ఆయా టీచర్ వ్యవహ రిస్తున్నారని పిల్లలను సెంటర్ కు పంప కుండా ఇంటి దగ్గరే ఉంచుకున్న పరిస్థితిలు దాపురించాలని వాపోతున్నారు. ఈ విషయంపై టీచర్ అర్జునారెడ్డిని వివరణ కోరగా రెండు సెంటర్ల నిర్వహణ తనపై ఉందని తనకు గత కొన్ని రోజుల నుండి ఆరోగ్యం సరి గా లేదు, మామకు క్యాన్సర్ లాస్ట్ స్టేజ్ లో ఉన్నాదని ఆయన బాగోగులు కూడా చూడడంతో పాటు తన ఆరోగ్య పరిస్థితులు చూసుకోవడంతోనే సెంటర్‌కు ఆలస్యంగా వస్తున్న అన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని పునరుద్ధించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: ఈనెల 11 రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప కోరారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యాలయంలో భవననిర్మాణ కార్మికుల సమావేశం నాగమద్దయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రావలసిన పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ ని వెంటనే విడుదల చేయాలని, ఉచిత ఇసుక పాలసీని సక్రమంగా అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 17 రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికులు అప్లై చేసుకున్న వారంకి గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి బీసీ రహిమాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ 17 తీసుకొచ్చి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఉచిత ఇసుక పాలసీని అమలు చేసి అందరికీ ఇసుక ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారని, సంక్షేమ బోర్డును పునఃప్రారంభించి భవన నిర్మాణ కార్మికుల ఆదుకుంటామని టీడీపీ చెప్పిందన్నారు. ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలన్నారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు, భవన్ నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నల్లన్న, భవన నిర్మాణ కార్మికులు ఆనంద్,ఇర్మియ ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్‌టికె నాయక్ ఆదేశాల మేరకు శుక్రవారం పరీక్ష ఫలితాలను పరీక్షల బాగాధిపతి డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో సెమిస్టర్‌లో 19 మంది, నాలుగో సెమిస్టర్‌లో 94 మంది, ఆరో సెమిస్టర్‌లో 135 మంది విద్యార్థులు పాసయినట్లు తెలిపారు.

యాగంటికి మహిళా అఘోర పాదయాత్ర

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ఉభయ తెలుగురాష్ట్రాల్లో వైరల్ అవుతున్న మహిళా అఘోర శుక్రవారం కర్నూలు లో ప్రత్యక్షం అయింది. కర్నూలు నుండి యాగంటిలోని ఉమామహేశ్వరులను దర్శించుకునేందుకు పాదయాత్ర ద్వారా బయలు దేరింది. గురువారం చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో ఆత్మహత్యకు ప్రయత్నం చేసి సంచలనం సృష్టించిన ఈ ఘోర కర్నూలు ప్రత్యక్షం కావడం విశేషం. కర్నూలు నగర శివారులోని హైదరాబాద్ రోడ్డులో అఘోరా ప్రయాణిస్తున్న వాహనం రిపేరి రావడంతో ఆ వాహనం అక్కడే ఉన్న షోరూంలో ఉంచి పాదయాత్ర ద్వారా యాగంటి బయలు దేరింది. కర్నూలు నగర శివారు నుండి బైపాస్‌లో ఆమె పాదయాత్ర ద్వారా వెళుతుంటే అఘోరాను చేసేందుకు వేలాది మంది ప్రజలు, మహిళలు రోడ్లపైకి వచ్చారు. దీంతో ట్రాఫిక్ స్తంబించిపోయింది. మీడియా వాళ్ళు అఘోరాను మాట్లాడటానికి ప్రయత్నం చేయగా తాను దొంగ అఘోర అని అంటున్నాంటూ మీడియా వాళ్ళు అడిగే ప్రశ్నలకు ఎంటువంటి సమాదానం చెప్పకుండా నో కామెంట్ అంటూ సున్నితంగా తిరస్కరిస్తూ యాగంటికి పాదాయాత్ర ద్వరా బయలు దేరింది.

జీ తెలుగు సింగింగ్ షో సరిగమప

విశాలాంధ్ర – కర్నూలు : విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16 – ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ ప్రత్యేక ఎపిసోడ్స్తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రారంభం నుంచీ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు ప్రసారం కానుంది. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోంది. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ మరింత స్పెషల్ చేస్తోంది.

జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర –దేవనకొండ : మండలం గుడిమిరాళ్ళ గ్రామానికి చెందిన ప్యాపిలి రామకృష్ణ, ప్యాపిలి మహాలక్ష్మి దంపతులు వ్యవసాయ కూలీలు. వారి కుమారుడు వేణు తల్లిదండ్రులు గర్వపడేలా ఆటను ఆడి రాణించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఎస్‌జిఫ్ యూ –19కు ఎంపికయ్యారని పిఇటి హరికృష్ణ, బాబు నాయక్ సార్ వాళ్ళు తెలిపారు. తల్లిదండ్రులు గురువు హరికృష్ణ ప్రోత్సాహంతో రాణిస్తున్నానని వేణు అన్నారు. గ్రామ ప్రజలు యువకులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి, గ్రామ ప్రజలు వేణుకు ధన్యవాదాలు తెలిపారు.

వాల్మీకి మహర్షి విగ్రహం ప్రతిష్ట

విశాలాంధ్ర – క్రిష్ణగిరి : మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం ప్రతిష్ట గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బస్టాండులో శుక్రవారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ వేద పండితుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూలమాలవేసి నమస్కరించారు. వాల్మీకి మహర్షి రామాయణ రచయితగా ప్రపంచవ్యాప్తంగా పేరనిక గల కవిని పిలిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వర గౌడ్, మాజీ ఎంపిటిసి చిన్న మాదన్న తులసి గౌడ్, ఉలవ బుజ్జులు, డీలర్ రాముడు, నక్క మద్దిలేటి, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం గత మూడు రోజుల నుంచి అక్షిత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామాంజనేయులు, రాజ్యలక్ష్మి సభ్యులు మోహనా చారి, జంగం వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన పీఠాధిపతులు వీరబ్రహ్మేంద్రస్వామి పీఠాధిపతి వీరంభట్లస్వామి, అభయాంజనేయ స్వామి పీఠాధిపతి రామాంజనేయులు, లలిత పీఠాధిపతి సుబ్రహ్మణ్యస్వామి, గాయత్రి ట్రస్ట్ నెంబర్ డాక్టర్ రఘునాథరెడ్డి వారి సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరంతో ఆంజనేయ స్వామికి సమర్పించి పూజలు నిర్వహించారు.

నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: ఆస్పరి మండలం బిల్లేకల్ గ్రామం ఏఎన్ఎం వరాలమ్మ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆమెపై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏవో అరుణ కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు, బిసన్నలు మాట్లాడుతూ బిలేకల్ గ్రామ ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు వచ్చి

ఆరోగ్య కేంద్రాలకు వెళ్తే అక్కడ ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మందులు ఇవ్వవలసిన ఏఎన్ఎం వరాలమ్మ మందులు ఇవ్వకుండా ప్రతిసారి మీటింగ్ సాకుతో ఆరోగ్య కేంద్రం నుంచి మధ్యాహ్నంకి వెళ్ళిపోతుందని చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకి వైద్య సేవలు అందించడంలో కూడా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ స్థానికంగా ఉండకుండా ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం లేటుగా వస్తూ, ఇంటికి తొందరగా వెళ్ళిపోతుందని అక్కడి ప్రజలు ఇదేమని నిలదీస్తే మండల కేంద్రంలో మీటింగ్ పేరు చెబుతూ వెళ్ళిపోతుందన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఉచిత ప్రభుత్వ వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను కలుపుకొని డిఎంహెచ్ఓ కార్యాలయం ముందర ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

మెడికల్ కళాశాల పనులు కొనసాగించాలి

విశాలాంధ్ర – ఆదోని క్రైమ్ : మెడికల్ కళాశాల పనులు యధావిధిగా కొనసాగించాలని ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ భాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జనరల్ బాడీ సమావేశం పట్టణ కార్యదర్శి దస్తగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, మండల, పట్టణ కార్యదర్శి కల్లుబావి రాజు, సుదర్శన్, ఏఐఎస్ఎఫ్ సీనియర్ నాయకుడు లింగప్ప హాజరై మాట్లాడారు. నియోజక వర్గంలో విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రభుత్వ విద్యా సంస్థలు నడపడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. నవంబర్ 12, 13 వ తేదీల్లో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ జిల్లా మహాసభలకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా వీరేష్, సందీప్, శివకుమార్, అబ్దుల్, మండల ప్రధాన కార్యదర్శిగా దస్తగిరి, సహాయ కార్యదర్శులుగా మోహన్, హుస్సేన్, మహబూబ్ బాష, కార్తీక్, కోశాధికారిగా

శేఖర్, మహిళా కన్వీనర్ చంద్రకళ, హరా కన్వీనర్స్‌గా చంద్రలేఖ, సాబేర, ముస్కాన్ లతోపాటు 19 మంది కార్యవర్గ సభ్యులుగా 31 మంది సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నాయకులు సోము, వినయ్, అంజి, మహేష్, వీరేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువలకు అడ్డంకులను తొలగించండి:

విశాలాంధ్ర – తుగ్గలి: మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో పలుచోట్ల డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, డ్రైనేజీ కాలువలు నిర్మించిన చోట అడ్డంకులను తొలగించాలని సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి రామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు వినోద్ కుమార్, చిరంజీవితో కలిసి సిపిఐ నాయకులు ప్రధాన రహదారుల గుండా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో చిన్నపాటి వర్షం వస్తే ప్రధాన రహదారులు నీటిమయమై దాదాపు పది 15 రోజులు దుర్వాసనలు వెదజల్లుతాయని దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వీటి అన్నిటికీ కారణం అధికారులు నిర్లక్ష్యమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పలుచోట్ల సైడ్ కాలువలు నిర్మించినప్పటికీ వర్షపు నీరు కాలువలోకి పోకుండా ప్రధాన రహదారి గుండా ప్రవహిస్తాయని వాటికి ఉన్న అడ్డంకులు వెంటనే తొలగించాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ విషయమై అధికారులు వెంటనే స్పందించకపోతే అదే ప్రభుత్వ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం విఆర్ఓ రాజేశ్వరికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు సుంకన్న, తలారి రంగుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాదిగ ఉమేష్‌పై పెట్టిన కేసును ఎత్తివేయాలి

విశాలాంధ్ర– చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండలం గూల్యం గ్రామంలో అదే గ్రామానికి చెందిన వారి చేతుల్లో దాడికి గురైనా దళిత యువకుడు ఉమేష్‌పై పెట్టిన కౌంటర్ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ హలహర్వి మండల అధ్యక్షులు బాపురం వీరేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన హాలహర్విలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిష్టన్న మాదిగ, గంధం శ్రీనివాస్ మాదిగ, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ హాజరయ్యారు. ఆలూరు తాలుకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు మాదిగ, పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూల్యం యల్లప్ప మాదిగ అధ్యక్షతన జరిగిన రాస్తారోకో కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ మాదిగ ఉమేష్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ మాదిగలపై దాడులకు పాల్పడితే చూస్తూ ఉరుకునే పరిస్థితి లేదన్నారు. రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ మాట్లాడుతూ నియోజకవర్గంలో మాదిగలపై దాడులకు పాల్పడుతుంటే గెలుపొందిన ప్రజా ప్రతినిధులు దాడిలో గాయపడిన బాధితులను కనీసం పరామర్శించలేదన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర – గోనెగండ్ల: యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు మునిస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక జూనియర్ కళాశాలలో నందు ఈ నెల 30వ మహసభల కర్ర పత్రాలు ఏఐఎస్ఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు కార్యదర్శి ప్రభాకర్, జలీల్, బడిషావలి, దావూద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర –ఆలూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యస్.ఈరేష్ పిలుపు ఇచ్చారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రామాంజినేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఈరేష్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ : ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ మండల కార్యదర్శి రాజు మహిళా కన్వీనర్ అఖిల మేఘన వసంత షిరాన్, మండల సహాయ కార్యదర్శి రవి వినోద్ మురళి శేఖర్ ఉపాధ్యక్షులు రవి ధనుంజయ్ రాము మని 21 మంది సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు.

కష్టపడితే వచ్చే సొమ్మే విలువైనది

విశాలాంధ్ర – కోడుమూరు: నీతి, నిజాయితీగా కష్టపడితే వచ్చిన సొమ్మే విలువైనదని, ఉచితంగా, వృధాగా వచ్చే డబ్బు ఏది మనది కాదని,అడ్డదారిలో డబ్బులు వస్తున్నాయంటే ఎవరు నమ్మరాదని కోడుమూరు ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు ప్రజలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆయన పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆన్లైన్ మోసాలు,నకిలీ లోన్ యాప్ వంటి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్,వాట్సాప్ వంటి యాప్ లలో అనుమానిత,అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేయరాదని తెలిపారు. ఫోన్ పే,గూగుల్ పే వంటి తదితర బ్యాంకు లావాదేవీల యాప్ ల ద్వారా ఆన్లైన్ లో పంపరాదన్నారు. గుర్తుతెలియని ఫోన్ నంబర్ల ద్వారా వచ్చే వాట్సాప్ వంటి యాప్ లలో న్యూడ్ కాల్స్, చాటింగ్ వంటి వాటి జోలికి పోకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సిపి నాయకులు రాజు, సిపిఎం నాయకులు వీరన్న,నర్రా నాగేశ్వరరావు, జీతూరి శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది మహబూబ్ బాషా పాల్గొన్నారు.

మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: నగరంలో పైపులైన్లు మరమత్తులకు గురైనప్పుడు వాటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ బీవై రామయ్య, సంబంధింత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐదు రహదారుల కూడలిలో జరుగుతున్న పైపులైన్ మరమ్మత్తు పనులను మేయర్ పరిశీలించారు. విఠల్ నగర్, విద్యానగర్, గాంధీ నగర్, మేడం కాంపౌండ్, నంద్యాల గేటు, తదితర ప్రాంతాలకు సంబంధించిన తాగునీటి పైపులైన్ గత రెండు రోజుల క్రితం మరమ్మత్తులకు గురైంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజల కు తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడగా, శుక్రవారం సమస్య ప్రదేశాన్ని గుర్తించి, మరమ్మత్తు పనులను అధికారులు, సిబ్బంది పూర్తి చేశారు. మరమత్తు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డీఈఈ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

జాబ్ కార్డు కలిగిన వారికి ఉపాధి కల్పిస్తాం

విశాలాంధ్ర – క్రిష్ణగిరి: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తామని ఉపాధి ఏపీవో నాగసులోచన అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కోయిలకొండ, కృష్ణగిరి, ఎరుకల చెరువు గ్రామాల్లో జరుగుతున్న చెక్ డ్యామ్ పూడికతీత పనులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి కూలీలతో మాట్లాడుతూ మండలంలో కొన్ని గ్రామాల్లో చెక్ డ్యామ్ పూడికతీత పనులను ప్రారంభించమన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు త్వరలో అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేపడతామని ఆమె తెలిపారు. ఉపాధి మధుకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రతాప్, ఫీల్డ్ అసిస్టెంట్ పులికొండ తదితరులు పాల్గొన్నారు.

నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా మార్చాలి

విశాలాంధ్ర–సి.బెళగల్: వయోజన నిరక్షరాస్యలను అక్షరాస్యులుగా మార్చి అందరికీ విద్యను అందించడం మనందరి బాధ్యత అని వెలుగు ఏపిఎం రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని స్థానిక స్త్రీశక్తి భవనంలో వీవో ఏలు పొదుపు సంఘాల మహిళా సభ్యులకు ఉల్లాస్పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ వారికి ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరా స్యతపై వలంటీర్ వాటిని గురించి వివరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో సీసీలు, బుక్ కీపర్‌లతో కలిసి మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మోసాలపై అప్రమత్తంగా ఉండండి : ఎస్సై

విశాలాంధ్ర–ఆలూరు: మండలంలోని అరికెర గ్రామం ప్రజలతో సమావేశమైన ఎస్ఐ వెంకట నరసింహులు డిఎల్ఎస్ఎ సిబ్బంది మాట్లాడుతూ మోసాలపై జరిగే దుష్పరిమాణాలపై అవగాహన కల్పించారు. ఈ నేరాలపై ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, మహిళలపై నేరాలు, సెల్ ఫోన్లు ఓటీపీ, మత్తు, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. మత్తు పదార్థాలు అక్రమ రవాణా జోలికెళ్తే మీపై చట్టపరమైన ఎలాంటి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో డియల్ ఎస్ఎ ఇబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు శుక్రవారం ఉదయం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాస్పిటల్ సూప రింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఒక ప్పుడు ఎక్సరే, స్కానింగ్ కోసం మరుసటి రోజు రిపోర్టులు వచ్చేవని అలాంటి పరిస్థితికి ఇప్పుడు లేదని చెప్పారు. పేషంట్లకు ఇబ్బంది కలగకుండా ఎక్సరే, స్కానింగ్ తీసిన ఒక గంట వ్యవధిలోనే ఫిలిమ్స్, రిపోర్ట్స్ అందజేస్తున్నామన్నారు. రేడియాలజీ సిబ్బంది మరింత కష్టపడి ఆసుపత్రికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సిబ్బందికి సూచించారు. కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సి పాల్, డా.చిట్టి నరసమ్మ, రేడియాలజీ హెచ్‌ఓడి, డా.రాధా రాణి, డిప్యూ టీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, రేడియాలజీ వైద్యులు, డా.హరినాథ్ పాల్గొన్నారు.

విక్రయాలు జరిగితే సీఎం దృష్టికి తీసుకెళ్తాం

విశాలాంధ్ర–మంత్రాలయం: పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో బెల్టు షాపుల విక్రయలు చాలా జరుగుతున్నాయని, గుడి, బడి అనుకోకుండా విచ్చలవిడిగా మద్యాన్ని అమ్మడం సరైంది కాదని మండల కన్వీనర్ పన్నగా వెంకటేశప్ప స్వామి అన్నారు. గుడి, బడి ఉన్నచోట బెల్టు షాపులు పెడితే రూ.5 లక్షలు జరిమానతోపాటు షాపుల లైసెన్స్‌ను రద్దు చేస్తామని ప్రభుత్వం చెప్పిందని ఆయన అన్నారు. మంత్రాలయంలో బెల్టు షాపులు రద్దు చేయాలంటూ ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల కన్వీనర్ పన్నగా వెంకటే శప్ప స్వామి, మాధవరం నాయకులు కృష్ణమోహన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ యల్లా రెడ్డి, వాగరూరు అబ్దుల్, తిమ్మాపురం కేశన్న, చెట్నాపల్లి తిక్కస్వామి, విజయరామిరెడ్డి, యోబు, వట్టప్ప నరసింహులు, బీమా, నావకోటి నారాయణ, గుడిసి నరసింహులు, భీమేష్, ముల్ల జాఫర్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన నన్నూరు ఎంపీటీసీ

విశాలాంధ్ర – ఓర్వకల్లు : మండలపరిధిలోని నన్నూరు గ్రామ ఎంపీటీసీ – 2 కుసుమలత తో పాటు 40 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే గౌరు చరిత టీడీపీ పార్టీ కందు వాలు కప్పి, సాదరంగా ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరినవారు వార్డ్ మెంబర్ రామకృష్ణ,మాజీ వార్డ్ మెంబర్ రాముడు, కిట్టు, మార్కేండాయులు, పీ షేక్ షా వలి, పాపన్న,చాకలి ఎల్లప్ప, కురువ రామాంజనేయులు, కురువ నాగరాజు, శేషన్న తదితరులు చేరారు. టీడీపీ మండల నాయకులు విశ్వేశ్వర రెడ్డి,మండల బీసీ సెల్ తలారి విజయుడు,మైనారిటీ నాయకులు హుసేన్ సర్కార్,శరఫ్ శ్రీపతి,తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-

కాయ్ రాజా... కాయ్..!

- పత్తికొండ లో జోరుగా పేకాట
- కేంద్రాలుగా లాడ్జీలు, డాబాలు
- సెలవు రోజులలో లక్షల్లో ఆట
- ఆలూరు నుండి మకాం మార్చిన నిర్వాహకులు
- పేకాట రాయుళ్లకు సహకారం అందిస్తున్న ఓ పోలీస్ అధికారి
- రోజువారి మామూల్లు అందడంతో మొద్దు నిద్ర
- రోడ్డున పడుతున్న కుటుంబాలు..

విశాలాంధ్ర –పత్తికొండ: పట్టణంలో జోరుగా పేకాట ఆడిస్తున్న నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాల్సిన అధికారులే మొద్దు నిద్ర వహిస్తు న్నారని, పేకాట వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పేకాట ఆడించే నిర్వాహకుల కుటుంబాలు మాత్రం మూడు కాయలు ఆరు పువ్వులుగా వర్ధిల్లుతున్నారని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. బహిరంగగా లాడ్జిలలోకి గుంపులు గుంపులుగా వెళ్లి పేకాట ఆడి వస్తున్న వారిపై పోలీసుల నిఘా ఉంచడం లేదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. లాడ్జిలలో దాబా లో రోజుకో చోట ఆట నిర్వహిస్తున్నారని, సెలవు రోజుల్లో మాత్రం లక్షల్లో ఆట సాగుతుందని బహిరం గంగానే చర్చించుకుంటున్నారు. ఆలూరు నియోజకవర్గంలో నుంచి పేకాట నిర్వాహకులు మకాం మార్చి పత్తికొండ ను ఎంచుకొని పేకాట స్థావరాలు ఏర్పాటుచేసి ఆడించడంతో యువత పేకాటకు ఎక్కువ ఆకర్షణ అవుతున్నారని, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరోక్షంగా పేకాట నిర్వాహకులకు ఓ పోలీసు అధికారి సహ కారం అందిస్తున్నారని, రోజువారి మామూలు దంతో మొద్దు నిద్రలో ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి పేకాట ఆడిస్తున్న నిర్వాహకులపై ఉక్కు పాదం మోపి, పేకాట ఆడి రోడ్డున పడుతున్న కుటుంబాలను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

మంచినీటిని సరఫరా చేయడమే తన ధ్యేయం

విశాలాంధ్ర – పెద్దకడబూరు: గ్రామానికి రక్షిత మంచినీటిని సరఫరా చేయడమే తన ధ్యేయం అని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులను గ్రామ సర్పంచ్ రామాంజనేయులు శుభ్రం చేయించారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రంగా కడిగి ంచారు. సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శుద్ధి చేయించిన తాగునీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా పంచాయతీ పని చేస్తుందన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌళిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.

నా ప్రియురాలిని పంపించండి..

విశాలాంధ్ర - కర్నూలు రూరల్: వారు ఇరువురు ప్రేమించుకున్నారు. పెళ్ళికూడా చేసుకున్నారు. పెద్దలు పంచాయతీ చేశారు. ఇరువురికి ఘనంగా పెళ్ళి చేస్తామని చెప్పారు. చివరకు తాను వివాహం చేసుకున్న ప్రియురాలను వేరే పెళ్ళి చేయాలని చూస్తున్నారు. తన ప్రియురాలు తనకు దక్కేవిధంగా చూడాలని ప్రియుడు కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. క్రిష్ణగిరి మండలం క్రిష్ణగిరికి చెందిన సంజీవరాజు, ఎరుకుల చెరువుకు చెందిన యువతీ ఇరువురు ప్రేమించుకున్నారు. ఇరువురు మేజర్ వయస్సులు కావడంతో అక్టోబరు 18న వివాహం కూడ చేసుకున్నామని సంజీవరాజు తెలిపారు. అక్టోబర్, 20న కృష్ణగిరి పోలీసు స్టేషన్లలో పంచాయితీ చేసి మేముద్దరం మేజర్‌లమని పంపించేసారన్నారు. పంచాయితీలో మూడు రోజుల్లో గ్రాండ్ గా వివాహం చేస్తాం అని చెప్పిపెద్దలు మమ్ముల్ని తీసికెళ్లారు. కానీ మూడవ రోజు మాకు తెలియకుండా పెద్దలు కలిసి పంచాయితీ చేసుకొని అమ్మాయిని ఒక వారం రోజులో తీసుకొని వచ్చి వివాహం చేస్తామని బలవంతంగా తీసుకెళ్ళారని తెలిపారు. ఇప్పుడు తనకు వేరే వివాహం చెయ్యలని చుస్తునారని, నన్ను తీసుకొని వెళ్లిపో లేదంటే నేను చనిపోతాను ఆ అమ్మాయి మెసేజ్‌చేసుందని తెలిపారు. మేము ఇద్దరం కలిసి బ్రతకాలనుకుంటున్నామని స్టేషన కి వెళ్లిన చెప్పినా పట్టించుకోవడం లేదని బాధి తుడు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని సంజీవరాజు కలెక్టరేట్ ఎదుట మీడియా ఎదుట విజ్ఞప్తి చేసుకున్నారు.

రెండేళ్లలోపు ప్రతి ఇంటింటికి తాగునీరు అందిస్తా

విశాలాంధ్ర - నందవరం : రాబోయే రెండేళ్లలోపు మండలంలోని ప్రతి ఇంటింటికి తాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గురజాల, రాయచోటి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్ ద్వారా కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి తాగు నీరు అందించాలని ఉద్దేశంతో గురజాలలో రూ. 44 లక్షలుతో 353కుళాయిలు, రాయచోటిలో రూ.24 లక్షలు 149కుళాయిలు వేస్తున్నామని, వాటర్ గ్రిడ్ తో గాజులదిన్నె ప్రాజెక్టు నుండి చేసి ప్రతి గ్రామానికి తాగు నీరు అందిస్తామన్నారు. గ్రామంలో ప్రతి వీధి వీధి తిరుగుతూ అవసరమైన చోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. గ్రామంలో పారిశుధ్య వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమాన్ని ఆపకుండా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళతో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గురజాల రాజేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఖాసీం వలి, ధర్మపురం గోపాల్, వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్న రాముడు, మిట్టా సోమాపురం వీరేష్, ఐ టిడిపి వీరేష్, దావీదు, రాజన్న, డబ్బా ఈరన్న, చంద్రన్న, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ పుల్లయ్య, యంఇఓ సుదర్శన్ రెడ్డి, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈలు నరసింహులు, ప్రేమ్ కుమార్, ఏపియం రాఘవేంద్ర, ఏపీఓ శ్రీనివాసులు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి: గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని టీడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష తెలిపారు. శుక్రవారం స్థానిక నాలుగవ ఎంపీటీసీ టిడిపి ఇంచార్జ్ జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాలతో చాగలమర్రి పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేపట్టామన్నారు. ప్రతి తెలుగుదేశం నాయకులు, కార్యకర్త టిడిపి అభిమానులు తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు తో కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో టీడిపి నాయకులు ఆలంసాగారి మౌలాలి, ముల్లా గఫార్, విద్యా కమిటీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, హనీఫ్, వెంకట్ రెడ్డి, రాజేష్, మాషీర్ మునాఫ్, జెట్టి సురేష్, జెట్టి కుమార్, జెట్టి సాయి పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించవచ్చు

విశాలాంధ్ర-పత్తికొండ: హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతో నివారించ వచ్చని మెడికల్ ఆఫీసర్ జె. నాగాంబిక పేర్కొన్నారు. శుక్రవారం పుచ్చకాయల మాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల, రక్త పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల వలస కూలీలు,హమాలీ వర్కర్స్, యువత అవగాహన కలిగి హెచ్ఐవికి గురికాకుండా ఉండాలని తెలిపారు. హెచ్ఐవి అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్ఐవి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపెర్వైజర్ రవికుమార్. జోనల్ సూపర్ వైజర్ హెచ్. రామాంజనేయులు, సూపర్ వైజర్స్ వరలక్ష్మి, ఉమామహేశ్వరి, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ సురేష్, ఏఎన్ఎం లు, సిహెచ్ఓలు, ఆశాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తాం..

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్‌టికె నాయక్ నాయక్ ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయం పరిధిలో నవంబర్ 2024లో జరగవలసిన డిగ్రీ 1వ, 3వ, 5వ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 18 నుండి, థియరీ 29 నుండి జరుపబడునని ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల టైమ్ టేబుల్ నిర్ణీత సమయంలో తెలియజేస్తామని తెలిపారు.

ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలో ఈనెల 9, 10 మరియు 23, 24 వ తేదీలలో జరిగే ప్రత్యేక ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ తాహసిల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నవంబర్ 9, 10 మరియు నవంబర్ 23, 24 వ తేదిలలో ఆళ్లగడ్డ నియోజక పరిధిలో గల అన్ని పోలింగ్ కేంద్రాలలో బి.ఎల్.ఓ. ల చేత ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమము లో భాగంగా బి.ఎల్.ఓ లు వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఫారం-6(కొత్త ఓటు నమోదు కొరకు), ఫారం-7(ఓటు తొలగించుట కొరకు) , ఫారం-8 (సవరణ మరియు ఓటు బదిలి కొరకు) స్వీకరించడం జరుగుతుందన్నారు. బూతు స్థాయి అధికారులు పోలింగ్ బూతుల వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లకు ఆయా తేదీలలో అందుబాటులో ఉంటారన్నారు. 18 సంవత్సరాలు నిండి ఇంకా ఓటు నమోదు చేసుకొని యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినది గా ఆమె కోరారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలి

విశాలాంధ్ర - ఆస్పరి: వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి అందరికీ విద్యను అందించడం మనందరి బాధ్యత అని వయోజన విద్యా ప్రాజెక్టు జిల్లా సూపర్వైజర్ నేమిలయ్య, వెలుగు ఏపిఎం జగదీష్ అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో వివోఏలు, పొదుపు సంఘాల మహిళా సభ్యులకు 'ఉల్లాస్'పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, వయోజనులకు విద్యపై వాలంటీర్లకు పూర్తి అవగాహన కలిగించారు. ఇందులో వారికి ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, వాలంటీర్ వ్యవస్థ ఎలా పనిచేయాలి, అక్షర వెలుగు వంటివి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్ష్య రాస్యులైన వయోజనులందరినీ అక్ష్యరాస్యులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకంను రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా దిద్దాల్సిన బాధ్యత వాలంటీర్లపై ఉందన్నారు. మండల పరిధి 33 గ్రామాల నుంచి 3500 మంది వయోజనులను గుర్తించామన్నారు. వారిలో ప్రతి 10మందికి ఒక వాలంటీర్ చొప్పున 350 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వెలుగు సీసీలు, వివోఏలు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల

విశాలాంధ్ర - మద్దికెర : రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వంచే విడుదల చేయబడిన 15వ ఆర్థిక సంఘం నిధులను 2024-25వ సంవత్సరమునకు మొదటి విడత నిధులు బేసిక్ గ్రాంట్ మరియు టైడ్ గ్రాంట్ ను ఆయా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాలకు సర్దుబాటు చేసిందని మద్దికెర ఎంపీడీవో సి.వి కొండయ్య శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మద్దికెర మండలమందలి గ్రామ పంచాయితీలకు సర్దుబాటు అయిన నిధులు బసినేపల్లి టైడ్ గ్రాంట్ రూ.3,30,762, బేసిక్ గ్రాంట్ రూ.2,20,507, మొత్తం రూ.5,51,269, బొమ్మనపల్లి టైడ్ గ్రాంట్ రూ.1,45,092, బేసిక్ గ్రాంట్ రూ 1,79423 మొత్తం రూ 4,48,558, బురుజుల టైడ్ గ్రాంట్ రూ 2,69,135, బేసిక్ గ్రాంట్ రూ.1,7943 మొత్తం రూ.4,48,558, బేసిక్ గ్రాంట్ రూ.2,17032 టైడ్ గ్రాంట్ రూ.1,44688 మొత్తం రూ.3,61,720 అగ్రహారం టైడ్ గ్రాంట్ రూ.6,15,734, బేసిక్ గ్రాంట్ 4,10,489 మొత్తం రూ.10,26,223, మద్దికెర టైడ్ గ్రాంట్ రూ.19,00,000, బేసిక్ గ్రాంట్ రూ.13,12,158 మొత్తం రూ.32,12,158, పెరవలి టైడ్ గ్రాంట్ రూ.10,45,665, బేసిక్ గ్రాంట్ రూ.6,97,109, మొత్తం రూ.174,2,774, ఎడవలి టైడ్ గ్రాంట్ రూ.2,19,047, బేసిక్ గ్రాంట్ రూ.1,18,116, మొత్తం రూ.3,37,163 రూపాయలను టైడ్ గ్రాంట్ గ్రామంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా బేసిక్ గ్రాంట్‌ను ఇతర అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచులు, పంచాయితీ అధికారులు గ్రామ అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు.

చౌడేశ్వరి అమ్మవారికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలో నందు గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కార్తీక మాస శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి,అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ,ఆలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైన్స్ షాప్ తొలగించండి..

విశాలాంధ్ర - హొళగుంద : ప్రజల భద్రత కోసం పనిచేయాల్సిన పోలీసులు, మద్యం దుకాణదారులతో కుమ్మకై గుడి, బడి అనే తేడా లేకుండ తమ స్వార్థం కోసం గుడి పక్కనే మద్యం దుకాణనికి అనుమతి ఇవ్వడంపై పలు కార్మిక సంఘం నాయకులు మండ్డి పడ్డారు. హొళగుందలోని మురళి రైస్ మిల్ సమీపంలోని ప్రధాన రోడ్డుపై వైన్స్ షాప్‌కు ఎక్సైజ్ అధికారులు అనుమతి ఇవ్వడం పై సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిఐటీయూ మండల అధ్యక్షుడు నాగరాజు, దళిత సమాఖ్య మండల అధ్యక్షుడు నల్ల మల్లేష్ మండ్డి పడ్డారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం వారుమాట్లాడుతూ సిద్దేశ్వర స్వామి దేవాలయం, జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో వైన్స్ షాపుకు అనుమతులు ఎలా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం దుకాణం ముందు నుండి జడ్పీ ఉన్నత పాఠశాల, రాయల్ రిఫా పాఠశాలలకు వేల సంఖ్యలో విద్యార్థి, విద్యార్థినిలు రాక పోకలు సాగిస్తుంటారని, అన్నారు. మద్యం దుకాణానికి సమీపంలో లక్ష్మి దేవాలయం ఉండడంతో నిత్యం మహిళలు, ఈ దారి గుండానే వెళ్లి దేవాలయంలొ పూజలు, వ్రతాలు చేస్తుంటారన్నారు. ప్రజలు తిరిగే చోట అధికారులు మద్యం దుకాణానికి అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు మద్యం దుకాణం తొలగించక పోతే కార్మిక, విద్యార్థి, ప్రజా సంఘాలతో ధర్నాలు చెప్పాడతమని హెచ్చరించారు. ఈ విషయం పై ఆలూరు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ లలితను వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఇచ్చామని, పాఠశాలకు 100 మీటర్ల దూరం గా ఉన్నాయని తెలిపారు.

రైతుల సౌలభ్యం కొరకే గోకులం షెడ్లు

విశాలాంధ్ర- చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని రైతుల సౌలభ్యం కొరకు గోకులం షెడ్లను నిర్మించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దౌల్తాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గోకులం షెడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి అల్లా బకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులు వ్యవసాయంతో పాటు పశు వుల పెంపకంతో అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గోకులం షెడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే దౌల్తాపురం గ్రామానికి చెందిన మేకల రామాంజనేయులు కు ఆరు పశువులకు సంబంధించి రూ.2 లక్షల30 వేలు విలువగల గోకులం షెడ్‌ను మంజూరు చేయడం జరిగింది. సకాలంలో గోకులం షెడ్లను నిర్మాణాలు పూర్తి కావడంతో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం మండల ఏపీవో అహ్మద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధీర్, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ కర్నూల్ : కూటమి ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి.మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. విద్యుత్ చార్జీల సర్దుబాటు పేరుతో ప్రజలపై భారం మోపడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు పరిగెల మురళీ కృష్ణ ఆధ్వర్యంలో కర్నూలు నగరం కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న విద్యుత్ భవన్ ఎస్ ఈ కార్యాలయం ముందు శు క్రవారం సాయంత్రం లాంతర్లతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 5 నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారనీ అత్యంత దారుణంగా కరెంటు చార్జీల భారాన్ని మోపుతున్నారని. ఇప్పటికే రూ.6 వేల కోట్ల భారం మోపారని ఇది చాలదు అన్నట్లు ఇంకో రూ.11వేల కోట్లు సిద్ధం చేశారని, మొత్తం రూ.17 వేలకోట్లు సర్దుబాటు కింద మోపు తున్నారని మీకు ఓట్లు వేయడం ప్రజలు చేసిన పాపమా ప్రతిపక్షంలో ఇచ్చిన హామీలు నిల బెట్టుకోరా జగన్ మోహన్ రెడ్డి 5 ఏళ్లలో రూ.35 వేల కోట్లు భారం మోపితే మీ 5 నెలల పాలనలో రూ.17 వేల కోట్లు భారమా ఇది న్యాయమా చంద్రబాబు విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి అన్నారు. అవకత వకలు జరిగితే చర్యలు తీసుకోవాలనీ మురళీ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు షేక్ జిలాని బాష, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, పార్లమెంట్ సమన్వయకర్త విజి రాం పుల్లయ్య యాదవ్ పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టియుసి అధ్యక్షులు బి బతకన్న, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అనస్థీషియా వైద్యుల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారతీయ అనస్థీషియా వైద్యుల జాతీయ సంఘానికి అనుబంధంగా, రాష్ట్ర సంఘంలో భాగంగా అనస్థీషియా వైద్యుల సంఘం నంద్యాల శాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక బాలాజీ కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా నంద్యాలలో మూడు దశాబ్దాలకుపైగా అనస్థీషియా సేవలు అందిస్తున్న డాక్టర్ జి.రవికృష్ణ, రెండు దశాబ్దాలకు పైగా అనస్థీషియా సేవలు అందిస్తున్న డాక్టర్ కాతా మధుసూదన రెడ్డి కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధిగా డాక్టర్ డి.నాగరాజా రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ టి.నాగరాజు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వి.శేషఫణి, డాక్టర్ డి.మాధవి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్. ఆర్. మల్లీశ్వరి, డాక్టర్ ఎస్. మహబూబ్ బాషా,వైజ్ఞానిక కార్యక్రమాల సమన్వయకర్తగా డాక్టర్ కె.సంపత్ కుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రేచల్ ప్రియాంక, డాక్టర్ శ్రీ లక్ష్మీ, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ చెన్నకేశవ, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ అనూష, డాక్టర్ కవిత, డాక్టర్ రవితేజ, డాక్టర్ శ్రీధర్ రెడ్డి డాక్టర్ ప్రదీప్‌లతో నూతన కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శస్త్ర చికిత్సలలో అనస్థీషియా వైద్యుల పాత్ర చాలా కీలకమని, అనస్థీషియా రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, పరిశోధనలు అత్యంత క్లిష్టమైనటువంటి శస్త్ర చికిత్సలు చేయడానికి దోహదం చేశాయన్నారు. అంతేకాకుండా అనస్థీషియా వైద్యులు ఐసీయూ లలో అత్యవసర చికిత్స అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తున్నారన్నారు. నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం తరపున అన్ని వర్గాల ప్రజలకు, విద్యార్థులకు బేసిక్ లైఫ్ సపోర్ట్ అంటే అకస్మాత్తుగా రోగి గృహ తప్పడం, గుండె, ఊపిరి ఆగిపోయిన సమయాలలో సత్వర చర్యలపై సిపిఆర్ శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పౌరునికి ఈ శిక్షణ అవసరమన్నారు.

ఢక్రీడా దుస్తులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని విద్యార్థులు చదువులో బాగా రాణించి వైపిపిఎం పాఠశాలకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, సమాజం పట్ల బాధ్యత, సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని స్థానిక వైపి పియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1969-70 ఇంటర్ చదివిన పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. పాఠశాలలో, కళాశాలలలో చదివే 60 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పూర్వ విద్యార్థుల తరపున పంపిణీ చేశారు. ఈ బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు గతంలో పాఠశాల కాంపౌండ్ గేటు వేయించారని, శాశ్వత కళా మండపం నిర్మించడమే కాకుండా ప్రతి ఏడాది పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాన్ని పొందిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గత రెండేళ్లుగా విద్యార్థులకు బహుమతులు ఇస్తున్నారని పాఠశాల అభివృద్ధికి వారు చూపే శ్రద్ధ అభినందనీయమని అందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య తెలిపారు. త్వరలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కూడా పంపిణీ చేయనున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కాలం విద్యార్థులకు భయ భక్తులే లేవన్నారు. పూర్వ స్నేహితులు, విశ్రాంత ప్రిన్సిపల్ లక్ష్మిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గంగన్న, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధు శేఖర్ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

విశాలాంధ్ర - చాగలమర్రి : వజ్రాయుధమైన ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సత్తార్,స్వీప్ నాన్ టెక్నికల్ అధికారి హుసేన్‌బాబు విద్యార్థులకి సూచించారు. సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ షాబుద్దీన్ అధ్యక్షతన విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు ఓటును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రఘురామ్, కళాశాల కార్యదర్శి పుల్లారెడ్డి,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మహేశ్వరయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలని ఏపి బెస్త సంఘం ఆధ్వర్యంలో నంద్యాల ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపి బెస్త సంఘం రాయలసీమ ఇంచార్జి గగ్గెర వెంకట రమణయ్య మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో బెస్తలు మెజారిటీగా చేపల వేటపై చేస్తూ అదే వృత్తిగా జీవితం గడుపుతున్నరని, కొందరు వివిధ వృత్తులు చేస్తూ జీవిస్తున్నారని, ఇంతవరకు ఏ చిన్న మీటింగ్ పెట్టుకోవాలన్న లేదా చిన్న ఫంక్షన్ చేసుకోవాలన్న ఎటువంటి కమ్యూనిటీ హాల్ లేక ఇబ్బందులకు గురివుతున్నారని, కమ్యూనిటీ హాల్‌కు పట్టణంలో స్థలం కేటాయించి బెస్తల అభివృద్ధికి సహకరించగలరని ఆమెను కోరారు. తహసీల్దార్ ప్రియదర్శిని సానుకూలంగ స్పందించి సంప్రదాయ మత్స్య కారులైన బెస్తలకు న్యాయం చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు పాణ్యం సుబ్బయ్య, శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జి బొల్లారం ప్రసాద్, తమడపల్లె మత్స్య సహకార సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నంద్యాల పట్టణ ఇంచార్జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రక్త గ్రూపు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా ఎస్.లలిత ఆధ్వర్యములో ,జంతు శాస్త్ర శాఖ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల సంయుక్తముగా కళాశాల విద్యార్థులకు, సిబ్బందికి రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు ఉచితముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రములో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.లలిత మాట్లాడుతూ, జీవితములో ప్రతిఒక్కరు తమ రక్త గ్రూపుల గురించి తెలుసుకోవాలని, అత్యవసర పరిస్థితులలో ఇది చాలా లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.బాబు నాథ్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఇదివరకే రక్తదాన ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమములను నిర్వహించమని తెలిపారు. జంతుశాస్త్ర విభాగతిపతి డా ఎస్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ రక్తం ప్రాణాధారమని, బ్లడ్ గ్రూపులు ప్రధానంగా నాలుగు. ఎ,బి,ఓ,ఏబీ, వాటిలో పాజిటివ్, నెగిటివ్ ఇలా ఎనిమిది రకాలు ఉన్నాయి. దాదాపు ఈ రక్త గ్రూపులే అందరికీ ఉంటాయన్నారు. అధ్యాపకులు డా.టి.సూర్యనారాయన రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీమతి కౌశల్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, సైఫుల్లా, అమీర్ బాష, జహీర్ బాష, నాగప్ప, ఖలీల్ ఉర్ రెహ్మాన్, పరమేశ్వరుడు ,అనేక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - ఆదోని: మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా మహాసభలకు హాజరుకావాలని యుటిఎఫ్ పట్టణ అధ్యక్షుడు సునీల్ రాజ్ కుమార్ కార్యదర్శి జగన్మోహన్ కోరారు. శుక్రవారం యూటీఎఫ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ అధ్యక్షులు సునీల్ రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని, ఉపాధ్యాయుల పక్షాన నిలబడే ఏకైక సంఘం యూటీఎఫ్ మాత్రమేనని అన్నారు. రేపు అనగా 9,10 తేదీలలో గూడూరు జరిగే యూటీఎఫ్ జిల్లా మహాసభలకు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ గౌరవ సలహాదారులుగా గిరిబాబు ,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున ఇమ్రాన్, రంగన్న,సాల్మన్,సుధాకర్ పాల్గొన్నారు.

కార్తీక వనభోజన మహోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : పట్టణంలో డిసెంబర్ 1వ తేదీన బలిజ సంఘీయుల ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. వనభోజన మహోత్సవ ఆహ్వాన పత్రికలను నూనెపల్లెలో ప్రముఖ బలిజ సంఘం నాయకుడు గుద్దేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు పసుపులేటి నారాయణ, గుద్దేటి వెంకటేశ్వర్లు, రవీంద్రనాథ్‌లు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రంలో కార్తిక వనభోజన మహోత్సవాన్ని మూలమఠంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వనభోజన మహోత్సవంకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరి, తోట ధనుంజయుడు, తోట భూపాల్, పత్తి మహేష్, గాజుల శీను, కిట్టు, నాగరాజు, తోట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.